విశాఖపట్టణం
మంగళవారం 2 జూన్ 2026

For a pure tomorrow..

# జయజయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:129 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## తమిళనాట మరో కొత్త పార్టీ

**రాజకీయ పార్టీ స్థాపన దిశా అన్నామలై**

**బీజేపీకి గుడ్ బై చెప్పే యోచనలో మాజీ ఐపీఎస్**

**ద్రవిడ రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)



తమిళనాడు రాజకీయాల్లో ఇప్పుడు సరికొత్త ముఖచిత్రం ఆవిష్కృతం కాబోతోందా? సింగం ఐపీఎస్ ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకుని, ఆ తర్వాత కమలం గూటికి చేరి ఆ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన కే. అన్నామలై బీజేపీకి గుడ్‌బై చెప్పబోతున్నారా? అంటే అవుననే అంటున్నాయి తమిళ మీడియా వర్గాలు. ఢిల్లీ పెద్దల ..మిగతా 2లో



## పవన్ సభకు అనుమతి నిరాకరణ

**తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ**

**జూన్ 2 నిర్వహణకు పిలుపునిచ్చిన జనసేన**

**శాంతిభద్రతల దృష్ట్యా నో పర్మిషన్**

**సహేతుకమైన కారణం లేకుండా నిరాకరణపై ఆగ్రహం**

**హైకోర్టును ఆశ్రయించే యోచనలో పార్టీ నేతలు**

(హైదరాబాద్ - జయజయహే)

ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్ నగరంలో జూన్ 2వ తేదీన తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' సమావేశానికి చుక్కెదురైంది. ఈ సభకు నగర పోలీసులు అనుమతి నిరాకరించారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అధికారికంగా జరగనున్న నేపథ్యంలో నగరంలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ..మిగతా 2లో

# ఎవరి ఆటలు సాగనివ్వం

**అరాచకాలు సృష్టిస్తే సహించం**

**చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేం**

**కత్తులు, కటార్లు తీసుకోస్తామంటే తడాఖా చూస్తారు**

**సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర హెచ్చరికలు**

**తునిలో పించన్లు పంపిణీకి హాజరు**

(తుని - జయజయహే)



ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం లోని చామవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజే శారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ..మిగతా 2లో

## విశాఖకు ఎయిర్ ట్రంక్ క్యాంపస్



**సీఈఓ రాబిన్ ఖుదాతో లోకేశ్ భేటీ**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

విశాఖపట్నంలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాను విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం ముంబయిలో ఎయిర్ ట్రంక్ సీఈవోతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖపట్నం అన్ని విధాలా అనుకూలత కలిగి ఉందని ఆయనకు మంత్రి లోకేష్ వివరించారు. అలాగే డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఏఐ, డేటా హైపర్ స్కేల్ హబ్‌గా విశాఖ నగరం ఆవిర్భవిస్తోందన్నారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, ..మిగతా 2లో

## విగ్రహాలు పగలగొట్టి పార్సిల్ చేస్తా

**నేను మొండిదాన్ని.. ఓపిక చాలా తక్కువ**


**తెలంగాణపై జోక్యం చేసుకుంటే పళ్లు రాలగొడతాం**

**ఏపీ పాలకుల ఏజెంట్ తెలంగాణ సీఎం**

**ఎక్కడ పడితే అక్కడ విగ్రహాలు పెడుతున్నారు**

**సాంస్కృతిక పెత్తనం చేస్తే సహించేది లేదు**

**తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కవిత వ్యాఖ్యలు**



(హైదరాబాద్ - జయజయహే)

పొలిటికల్ అవసరాల కోసం తెలంగాణ మీద పడి ఏడవటం సరికాదని, మేం రాజకీయ పరిణతి చెందిన వ్యక్తులమని.. ఎవరో రెచ్చగొడితే రెచ్చిపోయే వాళ్లం కాదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ విషయాల్లో జోక్యం చేసుకుంటే పళ్లు రాలగొడతాం అని ఏపీ నేతలను ..మిగతా 2లో

## కమర్షియల్ సిలిండర్ ధరల బాదుడు

**19 కిలోల ఎల్ పీజీ పై రూ. 42 పెంపు**

**సామాన్యుడుపై పరోక్షంగా బారం**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)




కొత్త నెల తొలి రోజులనే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 19 కిలోల కమర్షియల్ సిలిండర్ల ధరలను పెంచాయి. 1నుంచి దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్‌పీజీ వినియోగదారులపై అదనపు ఇంధన భారం పడనుంది. ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 42 మేర పెరిగింది. అయితే, గృహ అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధర లలో ఎలాంటి మార్పులు చేయకపోవడం సామాన్యులకు ఊరట ..మిగతా 2లో

## పెన్ అండ్ పేపర్ విధానమే..

**కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ సాధ్యం కాదు**

**ఇప్పటికిప్పుడు మార్చలేం.. సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)



జూన్ 21న జరగనున్న నీట్-యుజి పునఃపరీక్ష పెన్ అండ్ పేపర్ విధానంలోనే జరుగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అకస్మాత్తుగా పరీక్షా విధానాన్ని కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ గా మార్చడం ఆచరణాత్మకంగా అసాధ్యమని స్పష్టం చేసింది. సమయాభావం ఎన్‌టీఏ పై ఉన్న భారీ ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఆర్‌జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ..మిగతా 2లో

## పదవీ విరమణ వయస్సు పెంపు

**15 వేల మంది ఉద్యోగులకు గుడ్ న్యూస్**

2

## నేటి నుండి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

**యాత్ర ముగించుకుని వస్తున్న హాజీలకు స్వాగతం**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



# ఎవరి ఆటలు సాగనివ్వం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరిపై మరియు నంద్యాలలో జరిగిన వైఎస్సార్ విగ్రహ ధ్వంసం ఉదంతంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తాం, కత్తులు, కటార్లు తీసుకొస్తాం అంటే చూస్తూ ఊరుకోవడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు.. గుర్తు పెట్టుకోండి ఇక్కడున్నది సీబీఎన్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నది సామాన్య ప్రభుత్వం కాదని, కేంద్ర, రాష్ట్రాల్లో తిరుగులేని బలమున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని గుర్తు చేశారు. ఓ వైపు తాను , మరోవైపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇంకోవైపు దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని.. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తూ, శాంతిభద్రతలకు భంగం వాటిల్లేలా ఎవరి ఆటలు సాగనివ్వబోమని, ఈ విషయాన్ని రాసి పెట్టుకోవాలని ఆయన ధ్వజమెత్తారు.

నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై జరిగిన దాడి ఉదంతాన్ని చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిని ఎండగట్టారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై దాడి చేసింది సాక్షాత్తూ వైఎస్సార్సీపీ కార్యకర్తేనని, దానికి ఆ పార్టీ స్థానిక నేతే సపోర్ట్ చేశాడని క్షేత్రస్థాయి ఆధారాలతో సహా బయటపడిందన్నారు. మరి ఈ నిజం పేపర్‌లో ఎందుకు వార్తగా రాలేదు అని చంద్రబాబు నిలదీశారు. రాజకీయ



లబ్ధి కోసం, కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం కోసమే స్వయంగా ఈ డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు. నీ సొంత నాన్న విగ్రహాన్ని నీ పార్టీ వాళ్లే ధ్వంసం చేసినా పేపర్‌లో వేయవు.. ఎందుకంటే ఆ పని వెనుక ఉన్నది నువ్వే, ఆ దాడిని నువ్వే చేయించావు కాబట్టి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల అరాచక పాలనకు ప్రజలు ఎన్నికల్లో చరమగీతం పాడారని, అయినా ప్రతిపక్ష నేతల్లో మార్పు రాకపోవడం విచారకరమని చంద్రబాబు అన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం రాజీ పడబోదని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ నేతలు కల్పిత అల్లర్లను సృష్టించి రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని, ఇలాంటి కుట్రలను ప్రజలే తిప్పికొడతారని పిలుపునిచ్చారు.

**నెల ఒకటో తేదీనే రూ. 2,721 కోట్ల పెన్షన్లు**

సంక్షేమంపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చంద్రబాబు వివరించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ప్రతి నెల ఒకటో తేదీనే రూ. 2,721 కోట్ల నిధులను సిద్ధం చేసి నిరుపేదలకు పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. తుని పర్యటనలో భాగంగా వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు నేరుగా వెళ్లి పెన్షన్ అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా, లబ్ధిదారుల దరికే చేర్చేలా తమ పరిపాలన సాగుతుందని సీఎం హామీ ఇచ్చారు. రాజకీయ కక్షసాధింపులకు తావులేకుండా, రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని నమ్మకం వ్యక్తం చేశారు.

## పదవీ విరమణ వయస్సు పెంపు

### 15 వేల మంది ఉద్యోగులకు గుడ్ న్యూస్

(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలోనే క్యాబినెట్‌కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

## తమిళనాట మరో కొత్త పార్టీ

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయాలతో విభేదిస్తూ, ఆయన సొంతంగా కొత్త రాజకీయ పార్టీ లేదా సరికొత్త ఉద్యమాన్ని ప్రారంభించేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్లు తెలుస్తోంది. జూన్ 3వ తేదీన ఆయన చెన్నైలో ఒక ప్రెస్ మీట్ పెట్టి, తన భవిష్యత్తు కార్యాచరణను అధికారికంగా ప్రకటించబోతున్నారని తమిళ పాలిటిక్స్ లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో అన్నామలై మద్దతుదారులు ఆయన స్థాపించబోయే కొత్త పార్టీ పేరు, జెండా డిజైన్లను కూడా వైరల్ చేయడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఢిల్లీ కేంద్రంగా సాగే హైకమాండ్ రాజకీయాలకు స్వస్తి చెప్పి, తమిళనాడు మట్టి వాసన తెలిసిన ఒక ప్రాంతీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలన్నదే అన్నామలై ప్లాన్‌గా



కనిపిస్తోంది. కేంద్రంలోని బీజేపీ నాయకత్వంతో అన్నామలైకి గత కొంతకాలంగా విభేదాలు నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 9వ తరగతి విద్యార్థులకు త్రిభాషా సూత్రాన్ని హడావుడిగా అమలు చేయాలని చూడాన్ని అన్నామలై బహిరంగంగానే వ్యతిరేకించారు. తమిళనాడు సెంటిమెంట్‌కు అత్యంత సున్నితమైన భాషా వివాదం విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారని ఆయన ఎక్స్ వేదికగా తప్పుబట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆయన ఇలా తిరుగుబావుటా ఎగరేయడం, ఢిల్లీ పెద్దలకు ఆయన పంపుతున్న బలమైన పొలిటికల్ సిగ్నల్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో మళ్ళీ పొత్తు పెట్టుకోవాలనే ఢిల్లీ బీజేపీ పెద్దల నిర్ణయం అన్నామలైకి అస్సలు నచ్చలేదు. గతంలో జయలలిత, అన్నాదురైలపై అన్నామలై చేసిన ఘాటు వ్యాఖ్యల వల్లే కూటమి విచ్ఛిన్నమైందని, పొత్తు కుదరాలంటే అన్నామలైని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని ఎడప్పాడి పళనిస్వామి కండిషన్ పెట్టారు. దాంతో హైకమాండ్ ఆయనను తప్పించి నైనార్ నాగేంద్రన్‌ను అధ్యక్షుడిగా నియమించింది. పార్టీ లైన్ దాటకుండా అన్నామలై అప్పట్లో కూటమి తరఫున ప్రచారం చేసినప్పటికీ.. ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒకే ఒక్క స్థానాన్ని గెలుచుకుని ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ వైఫల్యం తర్వాత, ఢిల్లీ పెద్దల చేతుల్లో కీలుబొమ్మగా మారడం కంటే బయటకు రావడమే బెటర్ అని ఆయన డిసైడ్ అయినట్లు టాక్. తమిళనాడులో ప్రస్తుతం ద్రవిడ పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలకు తోడు నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం అధికారంలోకి వచ్చి సరికొత్త రాజకీయ శకాన్ని ప్రారంభించింది. యువత అంతా విజయ్ వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో, తాను కూడా ఒక స్వతంత్ర ప్రాంతీయ శక్తేనని నిరూపించుకోకపోతే తమిళ రాజకీయాల్లో వెనుకబడిపోతామని అన్నామలై భావిస్తున్నారు. అందుకే బీజేపీ రాష్ట్ర ఇన్-ఛార్జ్ నితిన్ నబిన్‌తో అత్యవసర సమావేశాన్ని కోరినట్లు సమాచారం. ఈ చర్చలు విఫలమైతే, జూన్ 3న ఆయన పార్టీ వీడటం ఖాయమని తమిళ పత్రికలు కథనాలు ప్రసారం చేస్తున్నాయి.. మరోవైపు, తమిళనాడు బీజేపీ సీనియర్ నాయకులు ఈ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నారు. అన్నామలై పార్టీ వీడటం లేదని, ఆయనకు జాతీయ స్థాయిలో ఒక కీలకమైన బాధ్యతను అప్పగించేందుకు అధిష్టానం ఆలోచిస్తోందని చెబుతున్నారు. ఒకవేళ అన్నామలై నిజంగానే సొంత పార్టీ పెడితే, అది తమిళనాడులో కాస్తో కూస్తో పుంజుకుంటున్న బీజేపీ ఓటు బ్యాంకును ఘోరంగా దెబ్బతీస్తుంది. ఏది ఏమైనా, మాజీ ఐపీఎస్ అధికారి తీసుకోబోయే ఈ తదుపరి అడుగు ఈ వారంలో తమిళనాడు రాజకీయాల్లో ఒక పెను భూకంపం సృష్టించబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## నేటి నుండి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

### యాత్ర ముగించుకుని వస్తున్న హాజీలకు స్వాగతం

### మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

అమరావతి, జూన్ 01 (జయ జయహే )

విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయవంతంగా యాత్ర ముగించుకొని తిరిగి వస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.గన్నవరం విమానాశ్రయం నుంచి రెండు దశల్లో వెళ్లిన 333 మంది ప్రయాణికులు తిరిగి వస్తున్నారని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. పవిత్ర మక్కా హజ్ యాత్ర - 2026 కోసం ఆంధ్రప్రదేశ్ నుండి దాదాపు 2000 మంది యాత్రికులు



బయలుదేరి వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విజయవంతంగా యాత్రను ముగించుకున్న హాజీల రాక ప్రారంభమైనట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి మొదటి దశలో ఏప్రిల్ 18,19 తేదీలలో విజయవాడ నుండి బయల్దేరిన 333 హజ్ యాత్రికులను ఎటువంటి ఇబ్బంది లేకుండా తిరిగి తీసుకురావడానికి మూడు ప్రత్యేక విమానాలలో వసతి కల్పించిన్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.సౌదీ అరేబియాలోని జెద్దా నుండి విజయవాడకు వచ్చే యాత్రికులందరూ సురక్షితంగా, ప్రశాంతంగా తిరిగి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మంగళ, బుధ, గురు వారం లలో విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి యాత్ర ముగించుకుని వస్తున్న హాజీ లు ప్రత్యేక విమానాల్లో చేరుకుంటారని తెలిపారు.రోజుకు 111 మంది చొప్పున మూడు రోజుల్లో, మూడు ప్రత్యేక విమానాల ద్వారా హాజీలు గన్నవరంకు చేరుకుంటారని వెల్లడించారు.2 3,4వ తేదీలలో తిరుగు ప్రయాణికులతో వస్తున్న విమానాలు విజయవాడకు చేరుకుంటాయని తెలిపారు.హజ్ యాత్రికులకు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికేందుకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించడం కూడా జరిగిందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఫరూక్ తెలిపారు. హజ్ యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు హాజీలు వస్తున్న ప్రత్యేక విమాన సమయాలను గమనించవలసిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లివచ్చిన ప్రతి ఒక్కరికి రూ. లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేస్తుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.


## కమర్షియల్ సిలిండర్ ధరల బాదుడు

మొదటి పేజీ తరువాయి...

కలిగిస్తోంది. సవరించిన ధరల ప్రకారం, ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 42 పెరగడంతో రిటైల్ ధర సిలిండర్‌కు రూ. 3,113.50 కి చేరింది. అలాగే హైదరాబాద్‌లో రూ.52 మేర పెరగడంతో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,367 అయింది. కోల్‌కతాలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 53.50 పెరగడంతో రిటైల్ ధర రూ. 3,255.50 కి చేరుకుంది. ఈ తాజా ధరల పెంపు వల్ల కమర్షియల్ ఎల్‌పీజీపై ఎక్కువగా ఆధారపడే రెస్టారెంట్లు, హోటళ్లు, క్యాటరింగ్ సర్వీసులు, చిన్న తరహా ఆహార వ్యాపార సంస్థలు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. కమర్షియల్ సిలిండర్ ధరలు పెరిగితే ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగా సామాన్యుడికి భారంగా మారుతుంది. హోటల్, రెస్టారెంట్స్ లలో ఫుడ్ ఐటమ్స్ ధరలు మరోసారి పెరగనున్నాయి. ఈ సవరించిన ధరలు జూన్ 1 నుండి అమలులోకి వచ్చాయి. గ్యాస్ కంపెనీలు సరిగ్గా నెల రోజుల తర్వాత కమర్షియల్ సిలిండర్ ధరలు పెంచాయి. అంతకుముందు మే 1న కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను భారీగా పెంచారు. మే నెలలో ఏకంగా రూ. 993 మేర పెంచారు. తాజాగా 42 మేర పెరిగింది. ఏప్రిల్ నెలలో 215 రూపాయలు, మార్చిలో 144 రూపాయల మేర 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంచడం తెలిసిందే.

**14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్ ధర**

గృహ అవసరాల కోసం వినియోగించే ఎల్‌పీజీ డొమెస్టిక్ సిలిండర్ల ధరల్లో ప్రస్తుతానికి ఎలాంటి మార్పు చేయకపోవడం ప్రజలకు ఊరట కలిగించింది. రాజధాని ఢిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ. 913 గానే ఉంది. హైదరాబాద్‌లో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.965 వద్ద ఉంది. ఇదివరకే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న లక్షలాది కుటుంబాలకు దీనివల్ల ఉపశమనం లభించింది. డొమెస్టిక్ 5 కేజీల సిలిండర్ ధర రూ. 357 వద్ద కొనసాగుతుండగా.. 47.5 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 130 మేర పెరగడంతో రూ.8,412 అయింది.



## విశాఖకు ఎయిర్ ట్రంక్ క్యాంపస్

మొదటి పేజీ తరువాయి...

రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ తదితర ప్రధాన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ సోదాహరణగా వివరించారు. విశాఖపట్నం నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎయిర్ ట్రంక్ సీఈవోకు లోకేష్ స్పష్టం చేశారు. మల్టీ - గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై తాము దృష్టి సారించామన్నారు. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ఆ సంస్థ సీఈవో రాబిన్ ఖుదాకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని రాబిన్ ఖుదాకు లోకేష్ చెప్పారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా తమ వద్ద సిద్ధమవుతున్నాయని చెప్పారు. ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలిసారి రాబిన్ ఖుదాతో మంత్రి లోకేష్ తొలిసారి సమావేశమయ్యారు. ఆ తర్వాత భారత్‌లో విస్తరణ కోసం ఎయిర్ ట్రంక్ సంస్థ బృందం పలుమార్లు ఏపీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. భారత్‌లో ఒక ప్లాట్ ఫాం ఏర్పాటు చేసిన తర్వాత విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. మరో వైపు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎయిర్ ట్రంక్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లలో ఆ సంస్థ ప్రాజెక్టులు కలిగి ఉన్నాయి.

## విగ్రహాలు పగలగొట్టి పార్సిల్ చేస్తా

మొదటి పేజీ తరువాయి...

హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు- సాధన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో విస్తరిస్తామన్న నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఆకాంక్షలపై కవిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఏపీ పాలకుల ఏజెంట్ తెలంగాణ సీఎంగా ఉండటం వల్ల రాష్ట్ర ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చినట్లుగా విగ్రహాలు పెడుతున్నారని.. మేం అధికారంలోకి వచ్చాక బిడ్డా.. ఈ



విగ్రహాలు పగలగొట్టి ఆంధ్రాకు పార్సిల్ చేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు.

తనకు ఓపిక చాలా తక్కువ అని, పాత నాయకుల తీరుగా ఉండనని, తనకు అంత విశాల హృదయం లేదన్నారు. ఏపీ నుంచి రావొచ్చు పోవచ్చు. సినిమా షూటింగ్స్ చేసుకోవచ్చు. రావొచ్చు రొయ్యలు అమ్ముకోవచ్చు పోవచ్చు అన్నారు. వ్యాపారవేత్తలకు రెడ్ కార్పెట్ పరుస్తాం. స్విట్జర్లాండ్, యూకే, జపాన్ వాళ్ల కాళ్లు పట్టుకుని ఇక్కడికి రండి భూములిస్తాం అంటున్నారు. ఆంధ్రలో శేఖర్ రెడ్డి శ్రీ సిటీ కట్టారు. 30 దేశాల నుంచి వచ్చి చాలా కంపెనీలు పెట్టారు. వ్యాపారం చేసుకుంటే మాకు ఎలాంటి సమస్య లేదు. ఆంధ్ర రాజకీయ నాయకులు మళ్లొచ్చి చక్రం తిప్పుతాం అంటూ చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

'పవన్ కళ్యాణ్ మీద ప్రొఫెసర్ నాగేశ్వర్ ఓ మాట అన్నారు. తరువాత పాశం యాదగిరన్న ఓ మాట మాట్లాడారు. ఇక్కడ ఏపీ పాలకుల ఏజెంట్ సీఎం కనుక మా ఇంటికి పోలీసులు వస్తున్నారు. ఇలా చేస్తే చూస్తూ ఊరుకునేది లేది. మాకు అన్ని హక్కులు ఉన్నాయి. రాజకీయంగా దమ్ముంటే ఎదుర్కోండి. అక్కడ రాజధాని కట్టడానికి చేత కాలేదు కాదు. కానీ ఇక్కడ తెలంగాణను నవ నిర్మాణం చేస్తారా.. మా పనులు మేం చేసుకుంటాం. మా నిర్మాణం మేం చేసుకుంటాం. విడిపోయింది రాష్ట్రమే కానీ ప్రజలు కాదు. ప్రజల మధ్య చిచ్చుపెడితే మాట్లాడే వాళ్లు లేరనుకున్నారా.. ఈ జెండా రాకముందే లెక్క వేరు. ఇప్పుడు లెక్క వేరు. ఇప్పుడు టీఆర్ఎస్ 2.శీ ఇక్కడ. ఇదివరకు మాతో పెట్టుకుంటే రాష్ట్రం సాధించుకున్నాం. ఈసారి మాతో పెట్టుకుంటే మూతిపళ్లు రాలిపడతాయి. కాబట్టి మా ప్రజల్ని తక్కువ చేసి మాట్లాడటం, మా మేధావులను టచ్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదు. లేనిపోని సాంస్కృతిక పెత్తనం చేయాలని చూస్తే సహించేది లేదు. మా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసే విషయం తరువాత చూసుకోండి. ముందు మీరు రాజధాని కట్టుకోండి. ఇక్కడ సెటిలైన ఆంధ్రవాళ్లు మా వాళ్లు. మాతో కలిసి ఉన్నారు. వాళ్లను కడుపున పెట్టుకుని చూసుకుంటాం. తెలంగాణ వాళ్లు ఎవ్వరిని ఇబ్బంది పెట్టే రకం కాదు. మా రాజకీయాల్లో జోక్యం చేసుకుంటాం, మీ సెక్రటేరియట్లో వేలు పెడతాం. మీ నీళ్లు దోచుకుంటాం అంటే కుదరదు. మా అస్తిత్వాన్ని ప్రశ్నించేలా ప్రవర్తిస్తే ఊరుకోం. ఏపీ పాలకుల ఏజెంట్ అయిన సీఎం ఆ పని చేసినా సహించేది లేదన్నారు' కవిత.

**ముందు ఏపీలో రాజధాని కట్టుకోండి..**


రెండున్నరేళ్లు అయింది. ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని పలుమార్లు డిమాండ్ చేశాం. కమిటీలు వేసింది చాలు. కేకేలు పీకేలు మాకొద్దు. అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చాలి. వారి కుటుంబాలకు పెన్షన్లు ఇవ్వడంతో పాటు హామీలు నెరవేర్చాలి. ఎవరిని చూసి ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారో వాళ్లు బాధ్యతగా ఇవి నెరవేర్చకపోతే ఉద్యమంగా మారుతుందన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునే ప్రోగ్రాం వాయిదా వేసుకుని, తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం కోసం పోరాడదాం. గోదావరి, కావేరి లింక్ ప్రాజెక్టు పోలవరం నుంచి పోతుందంటే ఒప్పుకుని సంతకం పెట్టి నీటి హక్కులు పోగొడుతున్నారని, ఇది సరికాదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. రాష్ట్రం తెచ్చుకున్న వాళ్లం, ఇప్పుడున్న ప్రభుత్వాన్ని ఎలా నిలదీసి పోరాటం ద్వారా సాధించుకోవాలి, ఏపీ ప్రభుత్వం కుట్రలను ఎలా ఛేదించుకోవాలో ఈ సందర్భంగా చర్చించుకుంటామన్నారు. రౌండ్ టేబుల్ తరువాత తీర్మానాలు చేసుకుంటామని పేర్కొన్నారు.

# అమ్మలుగన్న అమ్మ మాడుగుల మోదమ్మ

### కోర్కెలు తీర్చే కల్పవల్లి
### ఏర్పాట్లు పూర్తి
### నేడు మాడుగులలో అమ్మ జాతర

**మాడుగుల జూన్ 1 జయ జయహే**





ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, కోరికలు తీర్చి కలపవల్లి, అమ్మలు గన్న అమ్మ శ్రీ మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర మంగళవారం అత్యంత వైభవంగా జరగనుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు తెలిపారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వ్యవహరిస్తుండగా అధ్యక్షులుగా పి అప్పలరాజు, పాల్గొని సభ్యులుగా ఎస్ శ్రీనివాసరావు డి సూర్యరావు, బిహెచ్ పైడయ్య నాయుడు తో పాటు 16 మంది ఉత్సవ కమిటీ సభ్యులు ఈ ఉత్సవాన్ని పర్యవేక్షిస్తున్నారు. నెలరోజుల అమ్మవారి జాతరలో భాగంగా గత నెలలో అమ్మవారి కొలువు ఏర్పాటు చేశారు నెలరోజుల కొలువు అనంతరం



మంగళవారం అమ్మవారి జాతర నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సుమారు 300 మంది అదనపు సిబ్బందిని రప్పిస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా గత నెల 27 నుంచి గ్రామంలో శతకం పట్టు వద్ద సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి మాల ధరించిన భక్తులు కూడా గత నెల 31న దీక్ష విరమించారు. ఈ పండుగ సందర్భంగా పలుచోట్ల వివిధ శాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే వివిధ సంఘాల వారు మంచినీరు మజ్జిగ పంపిణీ భక్తులకు ఆహార పంపిణీ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా గ్రామంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన విద్యుత్ కటౌట్లు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. పాలూరు ప్రముఖులు ప్రజాప్రతినిధులు మంగళవారం జరిగిన ఉత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకోమన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారు చర్యలు చేపట్టారు. మొత్తం మీద అమ్మవారి జాతరకు అని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాన్ని జయప్రదం చేసి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాద స్వీకరించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.



## లక్కవరంలో తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

**చోడవరం జూన్ 1 జయ జయహే**

చోడవరం మండలం లక్కవరం ఎస్సీ కాలనీలో తాగునీటి బోరు పాడైపోవడం వల్ల నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత వారం రోజుల నుండి మంచినీటి బోరు పాడైయిందని విషయాన్ని పంచాయతీ కార్యదర్శి తెలియపరచినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం పరిచారు. వెంటనే తాగునీటి బోరు ను రిపేరు చేసి ప్రజలకు నీరు అందించే విధంగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాలని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజల అసహనం వ్యక్తపరుస్తున్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై బీజేపీ ఆందోళన

### రోడ్డుపై బైఠాయించిన జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు నిరసనగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ నిరసనకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర నాయకత్వం వహించారు.స్థానికుల కథనం ప్రకారం, ఇసుక ర్యాంపుల నుంచి వేగంగా వస్తున్న లారీలు రోడ్లపై ఇసుక జారవిడవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుకు ఆనుకుని ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడంతో గాలికి ఇసుక ఎగిరి ప్రయాణికుల కళ్లలో పడుతూ ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మే 31 సాయంత్రం తర్వాత ఇసుక తవ్వకాలు, రవాణా నిషేధం అమలులో ఉన్నప్పటికీ అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు భారీ యంత్రాలతో అక్రమంగా ఇసుక తవ్వి లారీల ద్వారా తరలించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో బీజేపీ నాయకుడు మట్టాడి రమణ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురై ఆయన గాయపడినట్లు తెలిపారు.సమాచారం అందుకున్న పిక్కి నాగేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన రమణను పరామర్శించారు. అనంతరం కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. రోడ్లపై పేరుకుపోయిన ఇసుకను వెంటనే తొలగించాలని, ఇసుక నిల్వలను రహదారులకు దూరంగా తరలించాలని, అక్రమ తవ్వకాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పిక్కి నాగేంద్ర మీడియా తో మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ కొందరు అధికారులు అక్రమ ఇసుక వ్యాపారులతో కుమ్మక్కై ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే ప్రజల తరఫున మరింత తీవ్ర స్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రత్నంపేటలో చలివేంద్రాలు ప్రారంభించిన జనసేన రాజు

**చోడవరం జూన్ 1 జయ జయహే**

చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రోలుగుంట మండలం రత్నంపేటలో గ్రామ జనసేన పార్టీ నాయకులు పెద్దాడ నాగేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన మూడు చలివేంద్రాలను సోమవారం చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు రాజు ప్రారంభించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు, ఉపాధి హామీ పథకం శ్రామికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వలన తమకు చాలా ఉపశమనం కలిగిస్తుందని ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన స్థానిక జనసేన పార్టీ నాయకులకు తమ కృతజ్ఞతలు అన్నారు. రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామికులకు అందవలసిన వేతనాలు సక్రమంగా అందుతున్నాయి లేదా అని వాకబు చేశారు. వారానికి ఆరు రోజులు పని చేయించుకుని నాలుగు రోజులు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని ఆయన దృష్టికి మహిళలు తీసుకొచ్చారు. రాజు అక్కడ నుండే మండల అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే సరిదిద్దాలని సూచించారు. అనంతరం గ్రామంలో 500 పైబడి పదవ తరగతిలో మార్కులు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులకు 1000 రూపాయలు వంతెన 9000 రూపాయలు నగదును అందిస్తూ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జానకిరాంపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు బలిజి మహారాజు లాలం నర్సింగరావు, అనిమిరెడ్డి రమణ, బెజవాడ వాసు, బుంగ కోటి బాబు, కేసరిపూడి శివాజీ ,పెద్దాడ నాగేష్, పెద్దాడ శ్రీను, శనివాడ సోమల్ల నాయుడు, బత్తిన ప్రసాదు, సిరిసిపల్లి శివ, పలక శ్రీను, కోమటి రమేష్, ఒంటిప సాగర్, ఊడి ఈశ్వరరావు , బుదిరెడ్ల శ్రీను, ఈదల నాగేశ్వరరావు ,విరోధుల మణికంఠ, ఈదెల గబ్బర్ , కే తారక్, వీర మహిళలు పెద్దాడ లక్ష్మి, మజ్జి నాగవర, టమటపు లక్ష్మి, టమటపులోవమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విశాఖ డైరీ ఆధ్వర్యంలో మంచినీరు పంపిణీ

**మాడుగుల, జూన్ 1, జయ జయహే**

మాడుగుల మోదకొండమ్మ వారి జాతర సందర్భంగా ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ కోరిక మేరకు విశాఖ డైరీ సహకారంతో మాడుగుల గ్రామంలో రెండు రోజులపాటు ప్రజలకు కూలింగ్ మంచినీరు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమ, మంగళవారాలలో ప్రతి ఇంటికి డైరీ వాహనం ద్వారా మంచినీటిని అందిస్తారు. మాడుగుల పాల సంఘం కార్యదర్శి జోగి నాయుడు ఆధ్వర్యంలో నీటి పంపిణీ జరుగుతున్నది. ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ప్రతి వీధిలోకి విశాఖ డైరీ వాహనం వస్తాదని నీటిని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఏ విధమైన రాకపోతే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



### టెన్త్ టాపర్లకు లయన్స్ క్లబ్
## ఘన సన్మానం

**చోడవరం జూన్ 1 జయ జయహే**

చోడవరం మండలంలోని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలలో ఎస్ఎస్సీ 2026 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడమ్స్ స్కూల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 32 మంది టాపర్ విద్యార్థులు సత్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు జిల్లా సివిల్ , సెషన్స్ జడ్జి ఎం. హరినారాయణ, సీనియర్ సివిల్ జడ్జి గౌరీ శంకర్, నోడల్ హెచ్ఎం వి. శేషగిరిరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారావు హాజరయ్యారు.అతిథులు విద్యార్థులను అభినందిస్తూ విద్య, క్రమశిక్షణ, లక్ష్యసాధన ప్రాముఖ్యతను వివరించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారాన్ని గుర్తుంచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి. సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన 32 మంది విద్యార్థులకు నగదు బహుమతులు, షీల్డ్‌లు మరియు శాలువాలతో ఘన సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులకు అభినందనలు తెలియజేసి వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ సభకు అనుమతి నిరాకరణ

మొదటి పేజీ తరువాయి...

తెలుస్తోంది. పోలీసుల నుంచి అనుమతి రాకపోవడంతో తెలంగాణ జనసేన ముఖ్య నాయకులు తక్షణమే స్పందిస్తూ హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. పోలీసుల నిర్ణయంపై జనసేన పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తాము బహిరంగంగా ఎలాంటి భారీ సభను నిర్వహించడం లేదని.... ఇండోర్ కన్వెన్షన్ సెంటర్లలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కేవలం 'ఆత్మీయ సాధక్ సమావేశం' మాత్రమే ఏర్పాటు చేసుకుంటున్నామని చెబుతున్నారు. హాలులో లేదా కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్గతంగా నిర్వహించుకునే ఇలాంటి సమావేశాలకు పోలీసులకు కేవలం ముందస్తు సమాచారం ఇస్తే సరిపోతుందని..... దీనికి ప్రత్యేకంగా పర్మిషన్ తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు.

"తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2000 మంది జనసేన సాధక్ లతో ఒక ఇండోర్ కార్యక్రమం నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. తెలంగాణ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్తలతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పోషించాల్సిన పాత్ర, జనసేన పార్టీ బలోపేతానికి సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసుకునే కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం అర్థరహితం. ప్రొఫెసర్ కె నాగేశ్వర్ వ్యాఖ్యలను ఆయనే ఉపసంహరించుకున్నారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున కూడా చర్యలు ఉండవు అని పవన్ కళ్యాణ్ ప్రజాముఖంగానే తెలిపారు. గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ హాల్ లో నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ కంపెనీల సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. అప్పుడు ఎప్పుడూ రాని పార్కింగ్ సమస్య జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకిగా చూపి నిరాకరించడం సహేతుకం కాదు" అని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

ఎలాంటి సరైన, బలమైన కారణాలు చూపకుండానే పోలీసులు కావాలనే తమ సమావేశానికి అనుమతి నిరాకరించారని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. జూన్ 2న జరగాల్సిన ఈ సాధక్ సమ్మేళనానికి అధినేత పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేయాల్సి ఉంది. ఈ క్రమంలో పోలీసుల అభ్యంతరాలను సవాల్ చేస్తూ.... సమావేశ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరుతూ జనసేన నాయకులు అత్యవసరంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు తీర్పు ఆధారంగానే రేపటి పవన్ కల్యాణ్ పర్యటన. సమావేశంపై స్పష్టత రానుంది. మరోవైపు పవన్ హైదరాబాద్ సభ నేపథ్యంలో... తెలంగాణ నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటును జీర్ణించుకోలేని వ్యక్తి... ఎలా సభ పెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలను దిష్టితో పోల్చారని... అలాంటి పవన్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## పెన్ అండ్ పేపర్ విధానమే..

మొదటి పేజీ తరువాయి...

జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది. భవిష్యత్తులో నీట్ పరీక్షల సంస్కరణలు, ఆన్‌లైన్ విధానం అమలు వంటి అంశాలపై జూలైలో విచారణ జరపనుంది. పిటిషనర్ సుధాకర్ సింగ్ తన పిటిషన్‌లో ఎన్‌క్రిప్టెడ్ క్వశ్చన్ పేపర్లు, ఏఐ నిఘా వ్యవస్థ, ఎన్‌టీఏ స్థానంలో కొత్త అథారిటీ ఏర్పాటు వంటి ముఖ్యమైన సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై జూలైలో విచారణ జరగనుంది. మే 3 న జరిగిన నీట్ యుజి పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంతో మరోసారి పరీక్షను నిర్వహిస్తుంది ఎన్టీఏ . ఈ నేపథ్యంలో పరీక్ష విధానం మార్పు కోసం పిటిషన్ దాఖలైంది. జూన్ 21న రీ-పరీక్ష సాఫీగా పెన్ అండ్ పేపర్ మోడ్‌లోనే జరుగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను విద్యార్థులు, తల్లిదండ్రులు స్వాగతించారు.

## గ్రామీణాభివృద్ధికి ఉపాధి, క్రీడలు, విద్య, ఆరోగ్య సేవల బలోపేతం అవసరం

(సి.హెచ్.ప్రతాప్)

**తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రాష్ట్రాల జనాభాలో గణనీయమైన భాగం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తోంది. గ్రామాల అభివృద్ధి లేకుండా రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపు, క్రీడలు--ఆటల ప్రోత్సాహం, పాఠశాలల అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం వంటి అంశాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయి.**

వ్యవసాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారం. అయితే వర్షాభావం, పంటల ధరల అస్థిరత, సాగు వ్యయాల పెరుగుదల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనివల్ల యువత ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఈ పరిస్థితిని మార్చాలంటే గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలను పెంచాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ కేంద్రాలు, పాల ఉత్పత్తుల యూనిట్లు, చేతివృత్తుల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చు. స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు కూడా గ్రామీణ యువతకు కొత్త అవకాశాలను అందిస్తాయి.

క్రీడలు, ఆటలు కూడా గ్రామీణాభివృద్ధిలో ముఖ్యమైన భాగం. అనేక గ్రామాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ సరైన మౌలిక సదుపాయాలు లేక వారు ముందుకు రాలేకపోతున్నారు. ప్రతి మండల స్థాయిలో క్రీడా మైదానాలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అవసరం. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలి. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయి. గ్రామీణ యువతకు క్రీడలు ఉపాధి అవకాశాలకు కూడా మార్గం చూపగలవు.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన విద్య లేకపోతే యువత భవిష్యత్తు దెబ్బతింటుంది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, సాంకేతిక వనరుల లేమి వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, ఆధునిక బోధనా సదుపాయాలు అందుబాటులోకి రావాలి. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి. మంచి విద్య గ్రామీణ యువతకు ఉన్నత అవకాశాల ద్వారాలను తెరుస్తుంది.

ఆరోగ్య సేవలు కూడా గ్రామీణ ప్రజల సంక్షేమానికి అత్యంత అవసరం. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు తొలి వైద్య సేవల కేంద్రాలుగా పనిచేస్తాయి. అయితే అనేక ప్రాంతాల్లో వైద్యులు, నర్సులు, అవసరమైన ఔషధాల కొరత కనిపిస్తోంది. గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు సమయానుకూల వైద్య సేవలు అందేలా ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. ఆధునిక పరికరాలు, అంబులెన్స్ సౌకర్యాలు, నిపుణుల సేవలు అందుబాటులో ఉంటే గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతుంది.

గ్రామీణాభివృద్ధి అనేది కేవలం రహదారులు, భవనాల నిర్మాణంతో పరిమితం కాదు. ఉపాధి, విద్య, క్రీడలు, ఆరోగ్య సేవలు సమన్వయంతో అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు స్వయం సమృద్ధిని సాధిస్తాయి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వం, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతాయి. బలమైన గ్రామాలే బలమైన రాష్ట్రాలకు పునాది. గ్రామీణ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడం ద్వారా సమగ్ర అభివృద్ధి లక్ష్యాన్ని సాకారం చేయవచ్చు.

# రైతుకు దిక్సూచి

## తెలంగాణ నూతన వాతావరణ సూచన విధానం

(సి.హెచ్.ప్రతాప్)

**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, రైతాంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం ధ్యేయంగా "తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం" అనే సరికొత్త వాతావరణ సలహా కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ ప్రత్యేక ఉద్యమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది వ్యవసాయదారులకు సమయోచితంగా మారుతున్న వాతావరణ పరిస్థితుల గురించి ఖచ్చితమైన సమాచారం అందించి, ప్రకృతి విపత్తుల నుండి పంటలను రక్షించడమే ప్రధాన ఉద్దేశ్యం. ప్రస్తుత కాలంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు వ్యవసాయ రంగానికి పెద్ద సవాలుగా మారాయి. ఇటువంటి తరుణంలో రైతులకు ముందస్తు సమాచారం అందించడం ద్వారా వారి పెట్టుబడి వృథా కాకుండా చూసేందుకు ఈ ప్రణాళిక ఎంతో తోడ్పడుతుంది.**



ఈ కార్యక్రమం ప్రధానంగా రైతులకు రోజువారీ వాతావరణ అంచనాలతో పాటు రాబోయే 10 రోజుల కాలానికి సంబంధించిన శాస్త్రీయ సూచనలను అందజేస్తుంది. వర్షపాతం, ఉష్ణోగ్రత వైవిధ్యాలు, గాలిలో తేమ శాతం, గాలి వేగం వంటి కీలకమైన అంశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పిస్తారు. ఈ శాస్త్రీయ సమాచారం ఆధారంగా రైతులు తమ పంట కాలపట్టికను సమర్థవంతంగా ప్రణాళిక చేసుకోవచ్చు. విత్తనాలు నాటే సమయం, ఎరువుల గుర్తింపు, పురుగుమందుల పిచికారీ, పంట కోతలు వంటి అత్యంత ముఖ్యమైన వ్యవసాయ పనులను వాతావరణానికి అనుగుణంగా మార్చుకోవడానికి ఈ సూచనలు ఎంతగానో ఉపయోగపడతాయి. దీనివల్ల అనవసరపు ఖర్చులు తగ్గడమే కాకుండా శ్రమ కూడా పొదుపు అవుతుంది.

ఈ ఉద్యమం యొక్క మరొక ప్రత్యేకత ఏమిటంటే, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం. జరవాణి అనువర్తనం, లఘు సందేశ సేవలు, ముందస్తు రికార్డు చేసిన ధ్వని సందేశాలు, దూరదర్శన్ మరియు ఆకాశవాణి మాధ్యమాల ద్వారా సమాచారాన్ని క్షేత్రస్థాయికి వేగంగా చేరవేస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో అత్యాధునిక స్వయంచాలక వాతావరణ కేంద్రాలను స్థాపించి, స్థానిక వాతావరణ మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. గ్రామ స్థాయిలో పనిచేసే వ్యవసాయ శాఖ అధికారులు ఈ సమాచారాన్ని విశ్లేషించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రైతులకు నేరుగా సలహాలు ఇస్తున్నారు. దీనివల్ల సాంకేతిక పరిజ్ఞానం లేని సామాన్య రైతులకు సైతం సులభంగా విషయాలు అర్థమవుతున్నాయి.

"తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం" వల్ల వ్యవసాయదారులకు బహుముఖ ప్రయోజనాలు చేకూరుతున్నాయి. భారీ వర్షాలు, వడగళ్ల వానలు, తీవ్రమైన వేడిగాలులు వంటి ప్రకృతి విపత్తుల గురించి ముందస్తు హెచ్చరికలు అందడం వల్ల పంట నష్టాన్ని గరిష్టంగా తగ్గించుకోవడానికి వీలవుతుంది. వాతావరణ అనుకూలతను బట్టి పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకాన్ని క్రమబద్ధీకరించవచ్చు. ఇది పెట్టుబడి వ్యయాన్ని తగ్గించడమే కాకుండా భూసారాన్ని కాపాడటానికి, పర్యావరణ సమతుల్యతను రక్షించడానికి దోహదం చేస్తుంది. సకాలంలో తీసుకునే జాగ్రత్తల వల్ల పంట దిగుబడి నాణ్యత పెరిగి, అంగడిలో మంచి ధర లభించే అవకాశం ఉంటుంది.

రాష్ట్రవ్యాప్తంగా సాగుదారులు ఈ కార్యక్రమం పట్ల ఎంతో సానుకూల ఆసక్తిని కనబరుస్తున్నారు. ముఖ్యంగా విద్యావంతులైన యువ రైతులు జరవాణి అనువర్తనాల ద్వారా అందుతున్న సమాచారాన్ని ఉపయోగించుకుంటూ తోటి రైతులకు సైతం అవగాహన కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ సేవలు పటిష్టంగా అమలు అవుతున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, రైతు వేదికల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి ఎలా జోడించాలో నేర్పుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వాతావరణ సలహా ఉద్యమం వ్యవసాయ రంగంలో స్థిరమైన ప్రగతికి బాటలు వేస్తోంది. రైతులకు ముందస్తు సమాచార శక్తిని అందించడం ద్వారా వ్యవసాయాన్ని ఒక లాభసాటి వ్యాపారంగా మార్చవచ్చని ఈ ప్రణాళిక నిరూపిస్తోంది. సమగ్ర సమాచార నిర్వహణ, అధికారుల నిరంతర పర్యవేక్షణ, రైతుల క్రియాశీల భాగస్వామ్యం కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించి, ప్రతి సాగుదారుడికి సాంకేతిక రక్షణ కల్పించడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడేలా రైతాంగాన్ని సంసిద్ధం చేయడంలో ఈ విధానం ఒక ఆదర్శవంతమైన నమూనాగా నిలుస్తుంది.

# గ్రామ దేవతలు జంతు బలి ఎందుకు కోరుకుంటారు

## దయ్యాలు భూతాలను ఊరి పొలిమేర దాటనీయకుండా ఎవరు కాపాడుతారు!

(శ్రీనివాసరావు పుట్టా)

**అవును ఈ దయ్యాలు భూతాలు, ఊరి పైన పడి ప్రజలకు హాని కలిగించే విధంగా నానా రకాల జబ్బులు , కలరా, మసూచికలు ఇలా ఎన్నో రకాల అర్థం కానీ జబ్బుతో ప్రజలను చంపుకు తింటాయి అని నమ్మకం. మరి ఈ భూతాల భారి నుండి ప్రజలను ఊరిని కాపాడటం కోసం ప్రతి గ్రామం లోను పార్వతి దేవి గ్రామదేవతగా వెలసి ఊరిని రక్షిస్తుంది.**



మరి ఆ తల్లి గ్రామ ప్రజలను ఎలా కాపాడుతుంది, ఆ భూతాల ఆకాలి ఎలా తెరుస్తుంది తెలుసుకుందాము.

గ్రామ దేవతలకు చేసే పూజ విధానం "వామాచారం" వమాచారం కూడా శ్రీవిద్యలో శాస్త్ర సమ్మతమైన విధానం.

ఆ తల్లి జగన్మాత భూతనాయకి కూడా. ప్రజలకే కాదు సకల సృష్టికి తల్లి ,ఆ భూతాలు ప్రేతాలు కూడా ఆ తల్లిని ని వేడుకుంటాయి. వమాచారం విధానం లో తాంత్రిక విధానంలో పూజలు జరుగుతున్న దేవాలయంలో ఉన్న అమ్మవారు అక్కడ పూజలు సక్రమంగా జరుగుతున్నశీత కాలం అక్కడ ప్రజలను పట్టి పీడించకుండా ఆ తల్లి అక్కడే కొలువై ఉండి ఊరిని ప్రజలను రక్షిస్తుంది.ఆ భూతాలకు కూడా ఆకలి తీర్చడం కోసం అక్కడ జంతు బలి ఇస్తారు, జాతర జరిపి కుంభం వేస్తారు, ఆ కుంభంలో, పిండి తలుగు, పొంగలి అన్నం, అంబలి, వడలు, మాంసపు,చేపలు వంటి వాటితో పులుసు ఇలాంటి వన్ని కుంభంలో ఉరి ప్రజలు సమర్పిస్తారు..అక్కడ ఇచ్చిన జంతుబలి రక్తం పడిన వెంటనే పీల్చుకుంటాయి. మనము కుంభంగా సమర్పించే ఆహారాన్ని ఆ భూతాలు ఆహారంగా స్వీకరిస్తాయి.అక్కడ బలి ఇచ్చిన మాంసాన్ని గర్భ గుడి లోకి అనుమతించరు. ప్రతి గ్రామ దేవత గుడి కి బలికోసం ఒక ప్రత్యేకత ప్రాంతం ఉంచుతారు. అక్కడ మటుకే బలి ఇవ్వడం జరుగుతుంది. కానీ ఆ బలి రక్తం అమ్మవారు ఆహారంగా స్వీకరించరు.

భూతలకు కూడా తల్లి కాబట్టి వాటి ఆకలి తీర్చి ఉరి ప్రజల ద్వారా ఆహారం వాటికి పెట్టించి ఊరి ప్రజలను పట్టి పీడించ కుండా వాటిని తొక్కి పెడతారు గ్రామ దేవతలు.కొంతమంది బలి ఎందుకు ఇస్తారో తెలియక గ్రామ దేవతలు మాంసం స్వీకరిస్తారు. హిందువులు బలులు ఇస్తారని నోటికి వచ్చినట్టు విమర్శిస్తున్నారు. బలి ఇచ్చేది దుష్ట శక్తులను శాంత పరచి ఊరిని కాపాడటానికి అని సమాధానం చెప్పండి

సనాతన ధర్మ ( హైందవ ) ఆచారాలలో కొంతమంది దేవతలకు జంతు బలులు సమర్పిస్తారు..కొన్ని సంప్రదాయాలలో తమ కోరికలు నెరవేర్చుకోవడాని కానీ మొక్కుబడిగా కానీ జంతు బలులు ఇచ్చే ఆచారం ఉన్నది. కానీ సనాతన ధర్మం లోని అన్ని విషయాలు మనుష్యుల ఇతర ప్రాణుల యొక్క హితం కోసం చెప్పబడ్డాయి. లోకమంతా సుఖంగా ఉండాలీ అన్న సనాతన ధర్మం , దానికి మూలం ఐన ఆ భగవంతుడూ ఒకరి కోరికలు తీర్చడానికి ఇంకొక ప్రాణాన్ని బలి కోరతాడా.....?

సనాతన ధర్మంలో భూతబలి అనే ఆచారం స్పష్టంగా చెప్పబడింది. ప్రజలు తాము ఇంటిలో వండిన అన్నమును కానీ ఇతర పదార్థమును కానీ గుడిలో వివిధ దిక్కులలో కానీ బలి పీఠం వద్ద కానీ ఉంచుతారు. వాటిని జంతువులూ ప్రకృతిలోని ఉగ్ర భూతములూ తింటాయి. ఇది గృహస్తులు కూడా ఇంటివద్ద చేయాల్సిన పనిగా చెప్పబడింది. ఐతే బలికి హోమానికి తేడా ఉన్నది హోమం అగ్ని ద్వారా ఇస్తారు. ప్రకృతిలోని ఇతర ప్రాణులకూ కూడా ఆహారం అందించే మంచి ఉద్దేశ్యముతో ఇది చెప్పబడినది.

శ్రీ విద్య మొదలైన సంప్రదాయాలలో జంతు బలుల ప్రస్థావన ఉన్నది. అవి దేవతలకు ఒక పొట్టేలునో మేకపోతునో నల్లపిల్లినో దున్నపోతునో బలి ఇవ్వమని చెప్పాయి. ఐతే దాని అర్థం ఒక అమాయకమైన జంతువును దేవుడి పేరు చెప్పి అన్యాయంగా హత్య చేయమని కాదు.. ప్రజలు దుష్ట గ్రహాలకు బలి కాకుండా కాపాడ టానికే..




## మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ

### వైసీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**




డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం తూర్పుగోదావరి జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ నేతలు జక్కంపూడి విజయలక్ష్మి, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ డీఎస్సీ-2025 నిర్వహణలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ, మెరిట్ జాబితాల గల్లంతు, డేటా తొలగింపు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమనేని రమేష్ మాట్లాడుతూ, "మెగా డీఎస్సీ" పేరుతో అభ్యర్థులను మోసం చేశారని ఆరోపించారు. పరీక్ష నిర్వహణలో పారదర్శకత లేదని, మెరిట్ జాబితాలను విడుదల చేయకుండా కేవలం ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే సందేశాలు పంపడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అక్రమాలు జరగకపోతే సీబీఐ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు ప్రభుత్వం సిద్ధమా అని ప్రశ్నించారు.ప్రశ్నాపత్రాల తయారీ, అప్లోడ్ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని, ఉద్యోగాల కేటాయింపుల్లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాలపై కూడా విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, నాగులపల్లి ధనలక్ష్మి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీఎస్సీ వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిగి నిజాలు వెలుగులోకి రావాలని ర్యాలీలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు.

# సాంకేతిక నైపుణ్యత కలిగిన యువతకు మంచి భవిష్యత్తు

**అనకాపల్లి జూన్ 1 (జయ జయహే)**



సాంకేతిక నైపుణ్యాలు కలిగిన యువతకు మంచి భవిష్యత్తు కు, కెరిర్ ఎదుగుదలకు ఎంతగా నో ఉపయోగపడతాయని స్టార్ వన్ బ్రాండ్ బాండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆడారి రాజశేఖర్ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయం లో సోమవారం జరిగిన కంప్యూటర్ శిక్షణ తరగతులు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ ఈ డిజిటల్ ప్రపంచంలో రాణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేర్చుకున్న ప్రతి నైపుణ్యం విజయానికి బాటలు వేయాలి అని ఇప్పుడు డిజిటల్ అక్షరాస్యులు మాత్రమే రేపటి ప్రపంచాన్ని శాసిస్తారన్నారు. నేర్చుకున్న ప్రోగ్రామింగ్ సాఫ్ట్వేర్ నైపుణ్యాలు లేదా బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం విద్యార్థుల కెరీర్ కు మెట్లుగా అవి మారుతాయి అన్నారు. టెక్నాలజీ ప్రతిరోజు మారుతుందని, నిత్యం కొత్త విషయాలను అప్డేట్ చేసుకుంటూ ఉండాలని కంప్యూటర్ను కేవలం పనిచేయడానికి మాత్రమే కాకుండా సృజనాత్మకతో కొత్త ఆవిష్కరణలు చేయడానికి వాడాలన్నారు. టెక్నాలజీ నైపుణ్యంతో సమాజంలోని సమస్యలకు పరిష్కారాలను వెతకవచ్చు, అలాగే కంప్యూటర్ పరిజ్ఞానంతో జీవితాల్లో అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. సర్టిఫికెట్ ఇన్ కంప్యూటర్ ఇన్స్ట్రక్ట్ ఎం ఎస్ ఆఫీస్, ఎం ఎస్ వర్డ్, ఎం ఎం ఎస్ఎ- క్స్ ఎల్, ఎం ఎస్ పవర్ పాయింట్ ఇంటర్నెట్ కాన్సెప్ట్స్ మొదలగు కోర్సులకు టెన్త్ క్లాస్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు శిక్షణ సర్టిఫికెట్లు ఇవ్వడం ఇదేవిధంగా శిక్షణలో నైపుణ్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోళ్లు ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరీ గ్రంథాల అధ్యక్షులు కార్యదర్శులు బుద్ధ రమణజి, కాంద్రేగుల వెంకటరమణ మాజీ కార్యదర్శి మల్ల బాపు నాయుడు, కాంద్రేగుల సత్యనారాయణ , కోరుబిల్లి పరి, బుద్ధ జోగు నాయుడు, కాంద్రేగుల సురేష్, కాంద్రేగుల నూకరాజు, దాడి ఈశ్వరరావు, శరగడం కిషోర్ , ఏ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు



## 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీ అభివృద్ధి కొరకు కేటాయించాలి

**అరకు/జయ జయహే.**

అల్లూరి జిల్లా అరకు వేలి మండలం మాదల పంచాయితీ చెందిన ప్రజా సంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీ అభివృద్ధి కొరకు కేటాయించాలని సోమవారం అరకు వేలి మండల ఎంపీడీవో మాదల పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎన్నికైన ప్రసాద్ కు కలిసి మాదాల పంచాయతీ సమస్య లకు వివరించడం అయినది. ఈ సమస్య కచ్చితంగా పరిష్కరించుటకు మనమందరం కూడా ముందుకు వెళ్దామని సానుకూలంగా స్పందించిన మండల ఎంపీడీవో మెమోణన అందిస్తున్న పంచాయతీ వివిధ గ్రామాల నాయకులు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు కుమ్మడి రమేష్ .పెసా కమిటీ ఎస్ గురుమూర్తి. పంచాయితీ నాయకులు సొమేలి సన్యాసి. జి నందరావు. జె మధు. ఎస్ సోమేశ్వరరావు. పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### పెన్షన్లు పంపిణీ చేసిన డాక్టర్ కందుల నాగరాజు

### ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా

**విశాఖపట్నం (జయ జయహే)**

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్, 32 వ వార్డు మాజీ కార్పొరేటర్, కె ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. సోమవారం అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతంలో పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన నాయకత్వం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల క్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి కూడా సానుకూల స్పందన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీ పి. లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.



### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న

## టీడీపీ నాయకులు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

నిడదవోలు పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సామాజిక భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ పెన్షన్ పథకాన్ని మరింత బలోపేతం చేస్తోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లను రూ.4,000కు పెంచడంతో పాటు, దివ్యాంగులు తదితర ప్రత్యేక వర్గాలకు రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు పెన్షన్లు అందజేస్తోందని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, ఒకటో తేదీ సెలవు దినంగా వచ్చిన సందర్భాల్లో ముందుగానే పంపిణీ చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బూరుగుపల్లి శేషరావు ఆదేశాల మేరకు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగో వార్డు ఇన్‌చార్జ్ శలబోయిన వెంకటరమణ, మదనగోపాలస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ తీర్థల రామచంద్రరావు, అందూరి విశ్వనాథ్, దండుబోయిన సోమరాజు, లక్కోజి నాగేశ్వరరావు తదితరులు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంటి వద్దకే పెన్షన్ అందించడం వల్ల ఇబ్బందులు తగ్గాయని తెలిపారు.



## పబ్లికేషన్ బుక్ పుస్తకాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీ పూజ చేతుల మీదుగా ఆవిష్కరణ

**పాడేరు/అరకు: జయ జయహే.**

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం జి.మాడుగుల మండలం గడుతురు పంచాయితీ చిన్నవానిపల్లెం గ్రామానికి చెందిన ఆదివాసి ఆణిముత్య విద్యావంతురాలు డాక్టర్ లక్ష్మి పాడేరు కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో అరకు కాఫీపై చేసిన అధ్యాయంలో భాగంగా డాక్టరేట్ పట్టా పొందారు. డాక్టరేట్ పబ్లికేషన్ బుక్ పుస్తకాన్ని ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆమెకు అభినందించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న విద్యావంతురాలుగా చదివి ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన అరకు కాఫీ పై పిహెచ్ డి చెయ్యడం ఎంతో అభినందనీయమా అన్నారు. భవిష్యత్తులోని ముందడుగుకు సాధ్యమైనంత వరకు సహకరిస్తామని నీకు చూసి మరి ఎంతోమంది ఉన్నత విద్యావంతులుగా తయారవ్వాలని ఆమె కోరారు.



## రాజేంద్రపాలెం జీపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్

**కొయ్యూరు : (జయ జయహే) న్యూస్ జూన్ 02**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు (గ్రాణాం) ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దనే పెన్షన్లను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల మొదటి రోజే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పంపిణీ చేపట్టామని ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్ గారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**మాడుగుల జూన్ 1 జయ జయహే**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మాడుగుల మండలంలో జరిగింది. మాడుగుల మండలంవీర నారాయణం గ్రామానికి చెందిన దాసరి వరుణ్,పెచ్చటి సాయికిరణ్ అనే వ్యక్తులు ఆదివారం రాత్రి గాదిరాయి గ్రామంలో జరిగిన పండగకు వెళ్లి అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మోటార్ సైకిల్ పై తిరిగి జంపిన వస్తుండగా మార్గమధ్యంలో చెట్టు ను ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందరు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు సమాచారం అందుకున్న మాడుగుల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాలనుపోస్టమార్టం నిమిత్తం చోడవరం ఆసుపత్రి కి తరలించారు. గాయాలైన వ్యక్తిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్టు ఎస్సై నారాయణరావు తెలిపారు.



## ఆకలి తీర్చడమే అసలైన వేడుక: శెట్టి జగదీష్

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**

జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా ఉంచి పేదల ఆకలి తీర్చే సేవా కార్యక్రమంతో టీడీపీ నగర కమిటీ కోశాధికారి, 22వ డివిజన్ ఇన్‌చార్జి శెట్టి జగదీష్ తన జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. సోమవారం గోకవరం బస్టాండ్ సమీపంలోని అన్న క్యాంటీన్‌లో వందలాది మంది పేదలు, కార్మికులు, దినసరి కూలీలకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించిన అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని శెట్టి జగదీష్ పేర్కొన్నారు. ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించడం ద్వారా ఈ క్యాంటీన్లు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు.రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జగదీష్ తెలిపారు. జన్మదిన వేడుకలను పేదల మధ్య జరుపుకోవడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే సందేశాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో తమ కుటుంబంలో జరిగే ప్రతి శుభకార్యాన్ని కూడా అన్న క్యాంటీన్లలో పేదలకు భోజనాలు అందించడం ద్వారా జరుపుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, పార్టీ నాయకుడు మాటూరి సిద్ధార్థ పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు. అన్న క్యాంటీన్లు నిరుపేదలకు వరంగా మారాయని, ఆకలి తీర్చడమే నిజమైన వేడుక అని శెట్టి జగదీష్ అన్నారు. కార్యక్రమంలో కొత్త రాజేష్, బ్రింగుమళ్ల నారాయణ, తనోజ్, పూర్ణ, పైండా రవి, రామ్ జి, శ్రావణ్, సీహెచ్ రాము తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని శెట్టి జగదీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

# ఇతర మతాలను గౌరవిస్తూ ముస్లింలు ముందుకు సాగాలి






### రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ పిలుపు

### మొగల్తూరులో ఘనంగా ఈద్ మిలాప్

**మొగల్తూరు, జూన్ 1, జయ జయహే**

మొగల్తూరు గ్రామంలో ఈదుల్ అదా (బక్రీద్ ) పండుగ తర్వాత జరిగిన ఆత్మీయ సమ్మేళనం భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించింది. మొగల్తూరు ముస్లిం సమాజం మొత్తం ఏకమై ఈ వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించింది. మధ్యాహ్నం ముస్లిం ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ నేతృత్వంలో ముస్లిం సమాజ జీవన విధానం పై ఇజ్తెమా కార్యక్రమం జరిగింది. సాయంత్రం నుండి హిందూ క్రైస్తవ సోదరులతో కలిసి ఈద్ మిలాప్ (ఆత్మీయ సమ్మేళనం)కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సభా కార్యక్రమానికి ఎం .జి. ఎం ఉస్మాని అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు , కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నర్సాపురం నియోజక వర్గ శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్, మాజీ శాసన సభ్యుడు బండారు మాధవ నాయుడు, నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, క్రైస్తవ సమాజం నుండి బోధకులు విచ్చేసి ప్రసంగించారు. మత సామరస్యానికి శాంతియుత సామాజిక జీవనానికి నర్సాపురం నియోజక వర్గం ఆదర్శంగా నిలుస్తుందని కొత్తపల్లి సుబ్బారాయుడు పేర్కొని ముస్లింల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. శాసన సభ్యుడు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మొగల్తూరు ముస్లిం సమాజం మిగతా మతాలను కలుపుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఆదర్శంగా నిలబడటం ప్రశంసనీయమని, ముస్లింల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ పార్టీ పరంగా ముస్లింల అభివృద్ధి కోసం అన్ని విధాల సహకారం అందిస్తానన్నారు. సభలో ముఖ్య ప్రసంగం చేసిన మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ భారతీయుడిగా పుట్టినందుకు తాను గర్విస్తున్నానని ముస్లింలు ఇతర మతాలను గౌరవిస్తూ సమాజం లో ముందుకు సాగాలని కోరుతూ ఇస్లాం బోధించిన సామాజిక విలువలను గురించి వివరించారు. హైదరాబాద్ నుండి ముఖ్య వక్తగా విచ్చేసిన సయ్యద్ ఇస్లాం, హిందూ మతాలు బోధించిన మానవీయ విలువలను గురించి వివరించారు . ఈ సభలో క్రైస్తవ సమాజం తరపున దైవాశీర్వాదం అలాగే రోమన్ క్యాథలిక్ మిషన్ తరుపున ఫాదర్ హాజరై అబ్రహామిక్ మతాల గురించి వివరించడం జరిగింది మొగల్తూరు ఆర్యవైశ్య సమాజం నుంచి ఎస్ ఎం ఆర్ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ఇస్లాం ప్రేమ క్షమా దయా గుణాలను పెంపొందించడానికి కృషి చేస్తుందని చెప్పారు. షేక్ పీర్ సాహెబ్ వందన సమర్పణ చేయగా ఈ కార్యక్రమానికి మొగల్తూరు ముస్లిం కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. హిందూ, క్రైస్తవ సోదరులు గ్రామస్తులతో కలిసి ముస్లిం కుటుంబాలు ఆత్మీయ విందును స్వీకరించారు. మొగల్తూరు ముస్లిం కమిటీ ఎంజీఎం ఉస్మాని మహబూబ్ అలీ అమీర్ భాష ప్రసాద్ షరీఫ్ హుస్సేన్ షేక్ సుభాన్ అన్వర్ భాష మస్తాన్ షారుక్ రాహుల్ షేక్ నజీర్ వలి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ప్రజల వినతులు స్వీకరించిన హోంమంత్రి అనిత






**నక్కపల్లి, జూన్ 01 (జయ జయహే)**

నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. కొన్ని ప్రజలు సమస్యలను మంత్రి అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మహిళ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. తన కుమార్తెపై సామూహిక అత్యాచారం జరిగినట్లు కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రచారం వల్ల తన కుమార్తె తీవ్ర అవమానం, మనస్థాపానికి గురైందని మంత్రికి వివరించారు. మహిళ ఫిర్యాదుపై స్పందించిన హోంమంత్రి అనిత, ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆ బాలిక విద్యాభ్యాసానికి అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# పాయకరావుపేటలో హోం మంత్రి అనిత పర్యటన





### లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### అత్యధిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వే జోన్ ఒక వరం.. హోం మంత్రి అనిత

**పాయకరావుపేట జూన్ 01:-(జయ జయహే )**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా సత్యవరం గ్రామానికి చేరుకున్న మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్ పంపిణీ అనంతరం హోం మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సత్యవరంలోని గౌరీ పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాంపురం గ్రామంలో బొడ్డపాటి వీరాస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, ఇటీవల అకాల వర్షాల కారణంగా మృతి చెందిన అరట్లకోట గ్రామానికి చెందిన ఎరకయ్య, శంకర్ కుటుంబాలను కూడా పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం గత రెండేళ్లుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నెల ఒక గ్రామానికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి గ్రామ స్థాయి నాయకుల వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ సెలవు రోజు వచ్చినా, ముందుగానే 31వ తేదీన పెన్షన్లు అందజేస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు దిశగా కూడా ప్రభుత్వం కీలక అడుగులు వేసిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం 50 ఎకరాల భూమి కేటాయించకపోవడంతో రైల్వే జోన్ ఏర్పాటుకు ఐదేళ్లు ఆలస్యమైందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలుమార్లు ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించడంతో రైల్వే జోన్ సాధ్యమైందని చెప్పారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వే జోన్ ఒక వరమని పేర్కొన్న మంత్రి, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని మంత్రి అనిత తెలిపారు.



# దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన అధ్యాయం...!

### రైల్వే జోన్ పోరాట సాధన సమితి కన్వీనర్ చలసాని గాంధీ

**విశాఖపట్నం, జూన్ 1, జయ జయహే**

విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కల సాకారం కావడం చారిత్రాత్మకమని రైల్వే జోన్ పోరాట సాధన సమితి కన్వీనర్ చలసాని గాంధీ పేర్కొన్నారు. సోమవారం నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఉపాధి అవకాశాల విస్తరణకు కీలకంగా మారనుందన్నారు. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్‌లోని వీఎంఆర్డీఏ ది డెక్ భవనంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఉన్నతాధికారులు, సిబ్బందిని ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త రైల్వే జోన్ ప్రారంభాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కీలకంగా కృషి చేసిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ఈ సందర్భంగా విదేశీ పర్యటనలో ఉండటంతో కార్యక్రమంలో పాల్గొనలేకపోయినప్పటికీ, ఆయన సేవలను గుర్తు చేస్తూ "థాంక్యూ ఎంపీ శ్రీభరత్ సర" అనే సందేశంతో అధికారులకు, సిబ్బందికి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి వై. బాలాజీ కిరణ్, ముఖ్య పర్సనల్ అధికారి ఎల్.వి.ఎస్.ఎస్. పాత్రుడు, ముఖ్య ఆర్థిక సలహాదారు పి. హరిప్రసాద్, ముఖ్య వాణిజ్య అధికారి (సమన్వయం) డి. సత్యనారాయణ, ముఖ్య మెకానికల్ అధికారి డాక్టర్ అమిత్ గుప్తా తదితర ఉన్నతాధికారులను ప్రతినిధి బృందం కలిసి అభినందనలు తెలిపారు.



# మానవత్వం చాటుకున్న వనభంగి ఉద్యోగస్థుల సంఘం

**ఏ ఎస్ ఆర్ జిల్లా (జయ జయహే)**

పెదబయలు మండలం, వనభంగి గ్రామం. గౌరవ వనభంగి ఉ ద్యోగస్తుల సంఘ సభ్యులు విశాఖపట్నంలో అనారోగ్యంతో బాధ పడుతున్న, సంఘం జనరల్ సెక్రటరీ జాగరపు. దశకోటి తల్లి జె. మంజుల కు సంఘం ద్వారా ఆదివారం సంఘ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు పరామర్శించి, సంఘ సభ్యులు చికిత్స కొరకు 20000/ రూపాయలు నగదు ఆర్థిక సహాయం చేసారు.. భవిష్యత్ లో ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు



### పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో

# పాల్గొన్న సురేష్

**పాడేరు (జయ జయహే)**

ఎన్టీఆర్ పింఛను భరోసాలో భాగంగా సోమవారం పాడేరు మండలం గుత్తులపుట్టులో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని, ఇందులోభాగంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి గ్రస్తులైన సాంబే చరణ్,వంతాల ఉమాదేవి,జగ్గన్ దొర ప్రశాంత్, సంతారి నవ సంతోష్ రాజు లకు రూ, 10,000/- చొప్పున అందించడం జరిగిందన్నారు. హృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలతో మొత్తం 56 మందికి పింఛన్లు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కొంతెలి వెంకట ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ శిరోమని తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ ఆందోళన సక్సెస్!







### పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు
### రోడ్డుపై బైఠాయించి...పడుకుని నిరసనలు
### పోలీసులకు నేతలకు మధ్య తోపులాట

**విశాఖపట్నం, జూన్ 1, జయ జయహే :**

డీఎస్సీపై వైసీపీ భారీ ఎత్తున ఆందోళన నిర్వహించింది. మండుటెండలో కూడా పెద్ద ఎత్తున నేతలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా పరిషత్ నుంచి భారీ ర్యాలీగా తరలివచ్చారు. కలెక్టరేట్ ఎదురుగా పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగులను దగా చేశారని, నిరుద్యోగుల ఆశలను నట్టేట ముంచారని దుయ్యబట్టారు. ఏకంగా రోడ్డుమీదే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పడుకుని నిరసన తెలిపారు. గడువు కన్నా ఎక్కువ సమయం ఆందోళన నిర్వహించినందుకుగానూ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజును పోలీసులు తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు వైసీపీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. మండుటెండలో కూడా చెమటలు కక్కుతూ వైసీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ అన్ని విభాగాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొనడం కూడా ఈ కార్యక్రమం విజయవంతానికి కారణమైంది. ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు , కార్యకర్తలు భారీగానే పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి క్రికెట్ టోర్నమెంట్ విజేత ముంచంగిపుట్టు

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

మండలంలో పండుగ వాతావరణం ఉట్టిపడేలా సాగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ముంచంగిపుట్టు క్రికెట్ క్లబ్ (ఎమ్.సి.సి) ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. సుజనకోట పంచాయతీ పరిధిలోని సుజనపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ఈ మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఆదివారం సుజనపేట వేదికగా జరిగిన అత్యంత ఉత్కంఠభరితమైన ఫైనల్



మ్యాచ్‌లో ముంచంగిపుట్టు మరియు బీట గ్రామాల జట్లు తలపడ్డాయి. ఇరు జట్ల మధ్య పోరు హోరాహోరీగా సాగగా, చివరికి బీట జట్టుపై ముంచంగిపుట్టు జట్టు అద్భుతమైన ఆటతీరుతో ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటాయని నిర్వాహకులు తెలిపారు. విజేతగా నిలిచిన ముంచంగిపుట్టు జట్టుకు ఆకర్షణీయమైన బహుమతితో పాటు నగదు పురస్కారాన్ని కూడా అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. విజేతగా నిలిచిన క్రీడాకారులను ముంచంగిపుట్టు సీనియర్ క్రికెటర్లు సర్ని సురేష్, జోషి, కిరణ్, తాజా మాజీ సర్పంచ్ వి. రమేష్ మరియు స్థానిక ప్రముఖులు, క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## రాజు పాక బిటి రోడ్డు వెంటనే ప్రారంభించాలి.. గ్రామస్తులు నిరసన!

**అనంతగిరి/జయ జయహే**

అనంతగిరి పంచాయతీ పరిధి రాజుపాక బీటి రోడ్డు పనులు కాంట్రాక్టు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు ఆదివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ వార్డు మెంబర్లు జె. సుబ్బారావు. జె రాజకుమారి.లు మాట్లాడుతూ అడవి తల్లి బాట కింద పంచాయతీరాజ్ 2.30 కోట్ల నిధులతో సుమారు రెండు కిలోమీటర్లు రోడ్డు పనులు నిధులు మంజూరు అయ్యాయని ఏడ దిగడుస్తున్న నేటి వరకు పనులు పూర్తి చేయకుండా కాంటాక్ట్ నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే పనులు పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రోడ్డు మీదుగా డెకపురం పట్క దౌవడ 50 మంది పివిటిజి లో జన్ మన్ గృహాలు నిర్మాణానికి సామాగ్రి రవాణా జరగక ఇల్లులు నిలిచిపోయిన ఇప్పటికైనా సరే రోడ్డు పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు. సన్యాసి. సింహాద్రి .తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ

**అరకు/జయ జయహే**

అరకు వేలి మండలం చిన్నలబుడు పంచాయితీ హట్టగూడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సచివాలయ సిబ్బందితో ఈ సందర్భంగా పంచాయతీ అధ్యక్షులు పాంగి భగత్ రామ్ పాల్గొని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ 1. సియ్యారి దొన్ను దొర ఆదేశాల మేరకు సోమవారం 1వ తారీకున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి అందజేయడం జరిగిందని ఆయన అన్నారు

# ఒక్క పోస్టూ భర్తీ చేయకుండా ప్రశ్నిస్తారా...!





### వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, జూన్ 1, జయ జయహే**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిన వారు ఇప్పుడు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. సోమవారం వేపగుంటలోని కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన డీఎస్సీ అభ్యర్థుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవితో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు మెగా డీఎస్సీపై విమర్శలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత ఓట్లు పొందేందుకు అనేక హామీలు ఇచ్చిన జగన్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేశారని గుర్తు చేశారు. 16,347 మంది యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం ద్వారా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తెలిపారు. వేలాది కుటుంబాల్లో ఆనందం నింపిన మెగా డీఎస్సీని అపవాదులతో మసకబార్చే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని స్పష్టం చేశారు.



## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా!

### విమ్స్ నూతన డైరెక్టర్ డాక్టర్ మన్మధరావు

**విశాఖపట్నం, జూన్ 1, జయ జయహే**

ఉత్తరాంధ్ర రోగుల కోసం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దుతానని విమ్స్ ఆస్పత్రి నూతన డైరెక్టర్ డాక్టర్ వి. మన్మధరావు అన్నారు. డైరెక్టర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం అన్నారు. సమిష్టి కృషితో విమ్స్ సర్వోతోముఖవృద్ధికి కృషి చేయనున్నట్టు తెలిపారు. విమ్స్ కు అన్ని హంగులు కల్పిస్తూ వైద్య సేవలను మరింత విస్తృత పరిచి పూర్తిస్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. విమ్స్ లోని ప్రస్తుతం తొమ్మిది విభాగాలు సూపర్ స్పెషాలిటీగా, 10 విభాగాలు జనరల్ గా పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు పనిచేసిన డైరెక్టర్ రాంబాబు ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు పంపారని వాటిని అదే స్పీడ్ తో ముందుకు తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత వున్న అంశం తన దృష్టికి వచ్చిందని ఈ అంశాన్ని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్ళి ప్రభుత్వానికి నివేదించి త్వరగా భర్తీ చేయడానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. హార్ట్ సర్జీరికి సంబంధించి పీపీపీ పద్ధతిలో క్యాథా ల్యాబ్‌హెఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఇదే వరకు పంపారని దాన్ని ముందుకు తీసుకువెళతానని చెప్పారు. అవయవ దానం పై ప్రజలకు పలు అపోహాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేసి అవయవదాన కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి డైరెక్టర్ పదవికి ఎంపిక చేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ప్రభుత్వానికిహెకృతజ్ఞతలు తెలిపారు. కేజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొపెసర్, ప్రొఫెసర్, వైస్ ప్రిన్సిపాల్, సర్జరీ డిపార్ట్మెంట్ విభాగధిపతిగా వివిధ హోదాల్లో 29 సంవత్సరాలు పనిచేసినట్టు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, అడ్మిన్ డాక్టర్ మనోజ్, డాక్టర్ శిరీష పాల్గొన్నారు

**గంటాను కలిసిన విమ్స్ డైరక్టర్ మన్మథరావు...!**

విమ్స్ డైరక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి.మన్మథరావు సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. అనేక వైద్య సౌకర్యాలున్న విమ్స్ ను కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా గంటా సూచించారు. వైద్యానికి పెద్ద పీట వేస్తున్న కూటమి ప్రభుత్వం విమ్స్ కు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటుందన్నారు.




### ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్-2

## ట్రోఫీ ఆవిష్కరణ

### క్రీడలు, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విశాఖపట్నం, జూన్ 1, జయ జయహే :**

విశాఖ వేదికగా చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ త్వరలో ప్రారంభం కానుందని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండేపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి ప్రకటించారు. విశాఖలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి పాల్గొని, ఈ టోర్నమెంట్ ట్రోఫీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో ప్రజలను కాపాడే సైనికుల సహాయార్థం ఈ నెల 27, 28 తేదీలలో పీఎం పాలెం వీడీసీఏ స్టేడియంలో ఈ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఒక గొప్ప ఆశయంతో జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు ప్రజలు, వాణిజ్య సంస్థలు భాగస్వాములు కావాలని, వచ్చే 25 రోజుల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు. మొత్తం 6 టీమ్‌లు తలపడే ఈ రెండు రోజుల టోర్నమెంట్‌లో సుమారు 35 నుండి 40 మంది ఎమ్మెల్యేలు, 15 మంది రాష్ట్ర మంత్రులతో పాటు సినీ, టీవీ ఆర్టిస్టులు, ప్రముఖ డాక్టర్లు క్రీడాకారులుగా పాల్గొంటారని చెప్పారు. టోర్నమెంట్ స్పాన్సర్‌షిప్ కోసం వ్యాపారవేత్త మారుతి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్న మంత్రి ఈ ఈవెంట్ ద్వారా సేకరించే కోటికి పైగా నిధులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి, నటుడు ఒ జ్ఞ్యూ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సామ రాజేందర్ రెడ్డి, నటుడు ప్రభాకర్, పున్రెడ్డి శివారెడ్డి, చారుణ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా గ్యాస్ పైప్‌లైన్‌పై తవ్వకాలు చేపడితే...

# చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఏ.జి అండ్.పి

**జయ జయహే - ప్రత్యేక ప్రతినిధి :**

ఓజిలి వద్ద ఉన్న ఏ.జీ.అండ్.పి సంస్థకు చెందిన గ్యాస్ పైప్ లైన్ పై ఎవరైనా తవ్వకాలు చేపడితే చట్టపరమైన చర్య తీసుకుంటామని ఏ.జీ.అండ్.పి సంస్థ పత్రిక ముఖంగా తెలియజేశారు. చిల్లకూరు మండల పరిధిలోని పున్నపువారిపాళెం జాతీయ రహదారి సమీపంలోని పెన్వీర్ కంపెనీ వెళ్లే రహదారి పక్కన నీటి నిలవలను తొలగించి క్రమంలో జెసిబితో తవ్వడం కారణంగా 90 ఎంఎం ఎం.డి.పి.ఈ గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతినిందని ఏజీ అండ్ పి సంస్థ పేర్కొంది. దీని ఫలితంగా, గ్యాస్‌తో ఉన్న పైప్‌లైన్ పగిలిపోయి, గ్యాస్ లీకేజీకి దారితీసిందని తెలిపారు. సహజ వాయువు పైప్‌లైన్ భద్రతను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. థింక్ గ్యాస్ వేసిన సహజ వాయువు పైప్‌లైన్ పై నిర్లక్ష్యంతో చేసిన కారణంగా నష్టం జరిగిందన్నారు. ఈ సంఘటన కంపెనీకి ముందస్తు సమాచారం లేకుండానే జరిగిందని, దీనితో థింక్ గ్యాస్ ఇందుకు బాధ్యులైన సంస్థపై అధికారికంగా ఫిర్యాదు చేసామన్నారు. ప్రస్తుతం ఐపీసీ సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం ఈ తరహా అనధికారిక నష్టానికి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ. 25 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కావున దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కంపెనీ వెంటనే పునరుద్ధరించింది . ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా తిరిగి




పునర్దించేలా చర్యలు తీసుకోవాలని కోరారు . ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తృతీయ పక్షం తవ్వకం పనిని ప్రారంభించాలని , ప్రణాళిక చేసుకుంటే , వారు 'డయల్ బిఫోర్ యు డిగ్' కాంటాక్ట్ నంబర్ ద్వారా మున్సిపల్ ,గ్రామ పంచాయతీ అధికారులకు లేదా గ్యాస్ పంపిణీ సంస్థకు తెలియజేయాలి. థింక్ గ్యాస్ కోసం టోల్-ఫ్రీ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999. గృహ వినియోగం కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జీ ) మరియు రవాణా వినియోగదారులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ ) సరఫరా చేయడానికి కంపెనీ తిరుపతిలో పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో ఏజీ అండ్ పి సమస్త కు సమాచారం తెలియజేయకుండా ఇటువంటి సంఘటనలు పునర్వృతమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సందర్భంగా పేర్కొన్నారు.



## కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో

# పీజీ ప్రవేశాలు

**ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్**

**విజయనగరం (జయ జయహే)**

ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సులలో ప్రవేశాల కి సంభందించిన నోటిఫికేషన్ బ్రోచర్ విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా, ఫైనాన్స్ ఆఫీసర్ ఇన్చార్జి ప్రొ. శరత్చంద్ర బాబు, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ ఇన్చార్జి డా. సురేష్ బాబు, ఒఎస్డి డా.తారకేశ్వరరావు, ఏవో డా.ఎన్ వి ఎస్ సూర్యనారాయణ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నాణ్యమైన ఉన్నత విద్య, పరిశోధన మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. సీయూఈటీ (పీజీ) అర్హత సాధించిన విద్యార్థులు విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న విభిన్న పీజీ కోర్సులలో ప్రవేశం పొంది తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ, ప్రవేశ ప్రక్రియను పారదర్శకంగా, విద్యార్థి-స్నేహపూర్వకంగా నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ బయోటెక్నాలజీ, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎంఏ సోషియాలజీ, ఎంబిఎ, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ ట్రైబల్ స్టడీస్, ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన సీయూఈటీ (పీజీ) ప్రవేశ పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ప్రవేశం పొందదలచిన అభ్యర్థులు ప్రవేశ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, సీట్ల వివరాలు మరియు ఇతర సమాచారాన్ని విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ ఀఀ.ఁఋఝజూ.ఖఀ.ఱఅ నుండి పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పనిదినాలలో నేరుగా సంప్రదించవచ్చని ఇన్‌ఛార్జి ఉపకులపతి వెల్లడించారు.



## పశువుల పాకకు నిప్పు పెట్టిన

# గుర్తు తెలియని వ్యక్తులు

**బుచ్చయ్య పేట జయ జయహే**

బుచ్చయ్యపేటమండలంవడ్డాదిలో ఆదివారం అర్ధరాత్రి భావిశెట్టి నీలమ్మకి చెందిన పశువులు పాక దగ్ధమైంది.ఈ ప్రమాదంలో పశువుల పాక పూర్తిగా దగ్ధం కాగా,ఈ సమయంలో పాకలో ఉన్న రెండు పాడి గేదెలు తీవ్రంగా గాయపడ్డాయి.స్థానికులు వెంటనే మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదు. గుర్తుతెలియని వ్యక్తులు పశువుల పాకకు నిప్పంటించి ఉంటారని బాధితరాలు భావిశెట్టి నీలమ్మ అనుమానం వ్యక్తం చేసింది.సోమవారం బుచ్చయ్యపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో ఎస్సై మనోజ్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు ప్రారంభించారు. వీఆర్వో గణేశ్ వెళ్లి నష్టం వివరాలను సేకరించారు.జడ్పిటిసి దొండా రాంబాబు, పిఏసిఎస్ అధ్యక్షుడు దొండానరేశ్,కూటమి నేతలు దొండా గిరిబాబు,దొండా సన్యాసిరావు, పలువురు గ్రామ పెద్దలు ఘటనా స్థలానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని జీవనాధారం కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎమ్మెల్యే రాజు, హౌసింగ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబుల ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని కూటమి నేతలు తెలిపారు.బుచ్చియ్యపేట పశు వైద్యాధికారి పద్మజ ఘటనా స్థలానికి చేరుకుని పాడి గేదెలకు వైద్యం అందించారు




## కాకరపాడు

# హెచ్‌పీ పెట్రోల్ బంకుపై ఫిర్యాదులు

**అధికారుల జోక్యం కోరుతున్న గిరిజన రైతులు..**

**కొయ్యురు : (జయ జయహే)న్యూస్ జూన్ 02.**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు లో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకు కు సంబంధించి వినియోగదారులు, రైతుల నుంచి వ్యక్తమవుతున్న ఫిర్యాదులు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. గిరిజన ప్రాంతాలకు చెందిన రైతులు, వాహనదారులు ఈ ఇంధన కేంద్రంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న తరుణంలో డీజిల్ సరఫరా, సేవల నాణ్యత, బంకు నిర్వహణ తదితర అంశాలపై ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను సంబంధిత శాఖలు సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలి అన్నారు.గిరిజన ప్రాంత ప్రజల అవసరాల దృష్ట్యా ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి.పెట్రోల్ బంకుల నిర్వహణలో పారదర్శకత, తూనికలు-కొలతల నిబంధనల అమలు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని చెబుతున్నారు. ఈ అంశంపై జిల్లా యంత్రాంగం, హెచ్‌పీసీఎల్ అధికారులు, తూనికలు కొలతల శాఖ, ఐటీడీఏ అధికారులు స్పందించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారికంగా స్పష్టత ఇవ్వడం ద్వారా అపోహలకు తావు లేకుండా చేసి గిరిజన ప్రాంత ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో

# చేర్పించండి

**డిఇఓ అప్పారావు నాయుడు**

**బుచ్చయ్య పేట జయ జయహే**

కార్పొరేట్ స్కూల్ కి మించి ప్రభుత్వ బడిలో విద్య బోధనలు అందిస్తున్నారని డిఇఓ గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. బుచ్చయ్య పేట మండలం వడ్డాది మోడల్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు కోసం కార్పొరేట్ స్కూళ్లను ఆశ్రయిస్తున్నారని దానివల్ల పేద ప్రజలు మరింత పేదవాలుగా మిగిలిపోతున్నారని అన్నారు . ప్రభుత్వ బడులలో చదువుకున్న వారంతా ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు చాలామంది ఉన్నారని ఆయన గుర్తు చేశారు . బడులలో నైపుణ్యత ఉన్న అధ్యాపకులచే ఇంగ్లీష్ బోధనను అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ బడిలో చదువుకున్న చిన్నారులకు యూనిఫామ్ బూట్లు బుక్స్ బ్యాగు వంటివి విద్యా కానుకగా పిల్లలకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అవే వస్తువులు ప్రైవేట్ స్కూల్లో తీసుకుంటే వేలకు వేలు డబ్బులు చెల్లించి తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను నెప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని ఆయన ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పి గీత బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు సి ఆర్ పి లు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పాడేరు సెయింట్ ఆన్స్ హెల్త్ సెంటర్ ఔదార్యం

**బరడలో ఉచిత వైద్య శిబిరం**

**302 ముందుకి ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ**

**19 మందికి వీల్ చైర్స్ పంపిణీ**

**ముంచంగిపుట్టు, జయ జయహే**




మండలంలోని మారుమూల ప్రాంతమైన బరడ పంచాయతీ కేంద్రంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాడేరు సెయింట్ ఆన్స్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో, హెల్త్ సెంటర్ ఇంచార్జ్ సిస్టర్ విన్సీ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సుకన్య, పవిత్ర కుమార్, శ్రీహితలు పాల్గొని రోగులకు



క్షుణ్ణంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 302 మందికి వైద్య పరీక్షలు చేసి, వారికి అవసరమైన వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు దివ్యాంగులకు చేయూత.. కళ్లద్దాల పంపిణీ హాజరైన వారిలో అంగవైకల్యంతో బాధపడుతున్న 19 మందిని గుర్తించి, వారికి ఉచితంగా వీల్ చైర్లు, కృత్రిమ కాళ్లు, నడక కర్రలను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే, చూపు సమస్యలతో బాధపడుతున్న 17 మందిని గుర్తించి, వారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ హెల్త్ సెంటర్ వైద్యులు, వైద్య సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు సానా

**కాకినాడ/విజయవాడ, జూన్ 1:(జయ జయహే )**



ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు రాజ్యసభ సభ్యులు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబు సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేషన్ పరిధిలో ఒకటవ డివిజన్ రమణయ్యపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేసి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పారదర్శకంగా అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. లబ్ధిదారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1,
BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com